




Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక







ఆదివారం 18-01-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 222 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


# పుర'పోరు'లో కాంగ్రెస్ హై వోల్టేజ్ ప్లాన్..!

## మంత్రులకే మున్సిపల్ విజయం బాధ్యతలు




- రెండుమూడు నియోజకవర్గాలకు ఒక మంత్రి ఇన్‌చార్జ్
- 18న మేడారంలో కేబినెట్‌లో ఎన్నికల వ్యూహాలపై కీలక చర్చ
- షెడ్యూల్ వచ్చేదాకా ఫీల్డ్‌లోనే మంత్రులు  స్పెషల్ క్యాలెండర్ రెడీ
- అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ మంత్రులదే పూర్తి బాధ్యత
- రెబల్స్‌కు చెక్ పెట్టే బాధ్యత మంత్రుల భుజాలపై
- బీజేపీ పట్టు ఉన్న ఉత్తర తెలంగాణ మున్సిపాల్టీలపై స్పెషల్ ఫోకస్
- బీఆర్ఎస్ బలమైన ప్రాంతాల్లో సీనియర్ మంత్రులతో కౌంటర్ ప్లాన్

మిగతా 2 లో

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు బాధ్యతలను మంత్రులకు అప్పగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఒక్కో మంత్రిని రెండు మూడు నియోజకవర్గాలకు ఇన్‌చార్జిగా నియమించి, ఆ పరిధిలోని మున్సిపాల్టీలను గెలిపించే బాధ్యతలను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఏ మంత్రికి ఏఏ నియోజకవర్గాలు ఇవ్వాలనే అంశంపై ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేసినట్లు సమాచారం. ఈ నెల 18న మేడారంలో జరగనున్న కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ మంత్రులకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు.


## రిపబ్లిక్ డే వేళ రాష్ట్రాలకు అలర్ట్..ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు




2 లో

దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సమీపిస్తున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీ లో భారీ ఉగ్ర ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. జనవరి 26 వేడుకలను లక్ష్యంగా చేసుకుని ఉగ్ర సంస్థలు దాడులకు కుట్ర పన్నుతున్నట్లు అందిన సమాచారంతో భద్రతా దళాలు అత్యంత అప్రమత్తమయ్యాయి.

## జిల్లాలో బాలుడి మిస్సింగ్ ఘటన విషాదాంతం



2 లో

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ వీధిలో పసుపులేటి అనిల్, చంద్రికల కుమారుడు అశ్విన్ మిస్సింగ్ ఘటన విషాదాంతంగా ముగిసింది. ఇంటి ఎదుట ఆడుకుంటూ అదృశ్యమైన మూడేళ్ల బాలుడు అశ్విన్, శనివారం ఉదయం తన ఇంటి సమీపంలోని కందకంలో మృతదేహమై కనిపించాడు. ఈ వార్త ఒక్కసారిగా బయటకు రావడంతో స్థానికంగా తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళితే.. వారం రోజుల క్రితం అశ్విన్ తన ఇంటి ముందు ఆడుకుంటూ ఉండగా ఒక్కసారిగా కనిపించకుండా పోయాడు.

## లిక్కర్ స్కామ్ కేసులో బిగ్ అప్‌డేట్.. విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు



2 లో

## మా దృష్టికి వచ్చింది.. సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లకు సీపీ సజ్జనార్ మరో హెచ్చరిక





2 లో

## 'మోడల్ స్కూల్' నోటిఫికేషన్




2 లో


## రాష్ట్రంలో తీవ్ర విషాదం.. తల్లితో పాటు ఇద్దరు పిల్లల అనుమానాస్పద మృతి



2 లో

## సీఎం తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటుండు

### మాజీ మంత్రి కేటీఆర్ సెన్సేషనల్ కామెంట్స్



2 లో

సీఎం రేవంత్ రెడ్డి అనాలోచితంగా తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధన కోసం చేపట్టి శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్‌గా నామకరణం చేస్తే.. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ టీజీ మార్చిందన్నారు. దాంతో ఏవరి జీవితాలు మారాయో.. ఎవరికి ఆనంద కలిగిందో తెలియదని అన్నారు. తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రక నగరం సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయన పాలన 'పిచ్చోడి చేతిలో రాయిలా' మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిర్వహించ తలపెట్టిన 'శాంతి ర్యాలీ'ని ప్రభుత్వం అప్రజాస్వామికంగా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

**సికింద్రాబాద్ అస్తిత్వంపై దాడి..**

చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు ఎన్ కౌంటర్!



2 లో

మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. శనివారం ఛత్తీస్ గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఇందులో భద్రతా దళాలకు మోస్ట్ వాంటెడ్‌గా ఉన్న మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు (డీకేఎస్‌జడ్‌సీఎం) పాపారావు అలియాస్ మోంగు (57) మరణించారు. పాపారావు దండకారణ్య ప్రాంతంలో మావోయిస్టు పార్టీలో కీలక వ్యూహకర్తగా వ్యవహరిస్తున్నాడు.

**పాపారావుపై రూ.కోటి రివార్డు..**

ఛత్తీస్‌గఢ్‌లోని కిష్టారం ప్రాంతానికి చెందిన పాపారావు.. మాడ్వి హిడ్మా వంటి ఇతర సీనియర్లు మరణించిన తర్వాత దక్షిణ బస్తర్‌లో మిగిలిన టాప్ మావోయిస్టు నేతల్లో ఇతడు ఒకడిగా కొనసాగుతున్నారు. దక్షిణ బస్తర్‌లో ఉన్న మావోయిస్టు క్యాడర్లపై పాపారావుకు గట్టి పట్టు ఉంది. దీంతో గత కొంతకాలంగా 'ఆపరేషన్ పాపారావు' పేరుతో భద్రతా దళాలు ఛత్తీస్ గఢ్ అడవులను జల్లెడ పడుతున్నాయి.

## ప్రాణం మీదకు తెచ్చిన ఫొటోలు..



2 లో

## సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు టీచర్లు దుర్మరణం, మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లకు తీవ్రగాయాలు



2 లో

# పురుషులకు సైతం ఫ్రీ బస్!

## ఏఐడీఎంకే సంచలన ఎన్నికల హామీలు ప్రకటన..



2 లో

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి ఏఐడీఎంకే ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. శనివారంపార్టీ వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ 109వ జయంతిని పురస్కరించుకుని, పార్టీ ప్రధాన కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం పళనిస్వామి ఐదు కీలక హామీలను ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ పర్యటనలు పూర్తికాకముందే ప్రజల్లోకి వెళ్లేందుకు కీలక నిర్ణయాలు వెల్లడించారు.

**పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం**

ప్రస్తుతం మహిళలకు అందుతున్న ఉచిత సిటీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పురుషులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి పురుషులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే 'మగళీర్ కులవిళక్కు' పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళా యజమానికి నెలకు రూ. 2,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని వారికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి కాంక్రీట్ ఇళ్లు, పట్టణాల్లో బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించి నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో కొత్తగా పెళ్లైన జంటలకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

**అమ్మ టూ వీలర్ స్కీమ్**

గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులకు పెంచుతామని హామీ ఇచ్చారు. అమ్మ టూ వీలర్ స్కీమ్ కింద 5 లక్షల మంది మహిళలకు ద్విచక్ర వాహనాల కొనుగోలుపై రూ. 25,000 సబ్సిడీ అందిస్తామని వెల్లడించారు.

## NH 65పై విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు..

### ఏపీ నుంచి వచ్చే వాహనాల దారి మళ్లింపు




2 లో

సంక్రాంతి పండుగ ముగిసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న ప్రయాణికులకు పోలీసులు కీలక సూచనలు చేశారు. 65వ జాతీయ రహదారి (NH 65)పై విస్తరణ పనులు, ఫ్లైఓవర్ల నిర్మాణాలు కొనసాగుతోన్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నల్లగొండ జిల్లా పోలీసులు పలు చోట్ల వాహనాల దారి మళ్లింపు చేపట్టారు. ముఖ్యంగా చిట్యాల, పెద్ద కాపర్తి, కొర్లపహాడ్, పంతంగి టోల్‌ప్లాజాల వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయే అవకాశం ఉందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా చిట్యాల, పెద్ద కాపర్తి సమీపంలో రహదారి పనులు జరుగుతుండటంతో అక్కడ వాహనదారులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు ముందస్తు ఆంక్షలు విధించారు.

## కుటుంబ తగాదాలతో యువకుడి ఆత్మహత్య



2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
ఆదివారం 18-01-2026

# రిపబ్లిక్ డే వేళ రాష్ట్రాలకు అలర్ట్.. ఉగ్ర ముప్పుపై నిఘా వర్గాల హెచ్చరికలు

మొదటి పేజీ తరువాయి

విదేశాల్లో తలదాచుకుంటున్న ఖలిస్థానీఉగ్రవాదులు, బంగ్లాదేశ్ కు చెందిన ఉగ్ర ముఠాలు ఈసారి స్థానిక గ్యాంగ్‌స్టర్ల ద్వారా దాడులకు పాల్పడే అవకాశం ఉందని సమాచారం. రాజధాని ఢిల్లీనే కాకుండా ఢిల్లీ మాత్రమే కాకుండా, ముంబై, హైదరాబాద్ వంటి ప్రధాన నగరాల్లో కూడా అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి.

నో ఫ్లై జోన్లను పటిష్ఠం చేయాలని ఆదేశాలు..

ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిగే ప్రమాదం ఉందని, ముఖ్యంగా రెడ్ ఫోర్ట్, కర్తవ్య పథ్ పరిసరాల్లో నో-ఫ్లై జోన్లను పటిష్ఠం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఢిల్లీ పోలీసులు హుటాహుటిన రంగంలోకి దిగారు. నగర వ్యాప్తంగా దాదాపు 20 వేల మందితో అదనపు బలగాలను మోహరించారు. హోటళ్లు, లాడ్జీలు, సెకండ్ హ్యాండ్ కార్ మార్కెట్లపై స్పెషల్‌గా ఫోకస్ పెట్టారు. రద్దీ ప్రాంతాల్లో ఉగ్రవాదుల పోస్టర్లను ప్రదర్శిస్తూ, ఏదైనా అనుమానాస్పద వస్తువు లేదా వ్యక్తి కనిపిస్తే వెంటనే 112 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. రెడ్ ఫోర్టు చుట్టూ షార్ప్ షూటర్లు, ఎన్ఎస్‌జీ కమాండోలను మోహరించారు. ఢిల్లీ సరిహద్దుల గుండా ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈసారి రిపబ్లిక్ డే వేడుకలకు యూరోపియన్ యూనియన్ అగ్రనేతలు ముఖ్య అతిథులుగా వస్తుండటంతో, కేంద్ర ప్రభుత్వం భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపడుతోంది. రాబోయే వారం రోజుల పాటు దేశ వ్యాప్తంగా ప్రధాన ఎయిర్‌పోర్టులు, రైల్వే స్టేషన్లలో హై అలర్ట్ కొనసాగనున్నట్లుగా కేంద్ర భద్రతా బలగాలు వెల్లడించాయి.

# జిల్లాలో బాలుడి మిస్సింగ్ ఘటన విషాదాంతం

మొదటి పేజీ తరువాయి

ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కంగారుపడిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. బాలుడి అదృశ్యంపై కేసు నమోదు చేసిన పోలీసులు, అప్పటి నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. సోషల్ మీడియా వేదికగా అశ్విన్ ఫోటోలను పంపిస్తూ ప్రజల సాయాన్ని కూడా తీసుకున్నారు.

తల్లిదండ్రుల అరణ్య రోదన...

పోలీసులు, కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలను జల్లెడ పట్టినప్పటికీ బాలుడి జాడ దొరకలేదు. అయితే, శనివారం ఉదయం ఇంటి ముందు ఉన్న కందకంలో ఏదో తేలుతూ ఉండటం గమనించిన స్థానికులు, అది అశ్విన్ మృతదేహంగా గుర్తించి అంతా షాక్‌కు గురయ్యారు. వారం రోజులుగా నీటిలోనే ఉండటంతో మృతదేహం పూర్తిగా ఉబ్బిపోయి గుర్తుపట్టలేని స్థితిలో ఉంది. తమ కళ్లెదుటే ఆడుకున్న బిడ్డ ఇలా విగత జీవిగా పడి ఉండటం చూసి తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. వారి అరణ్య రోదన చూసి స్థానికులు కూడా కన్నీరు పెట్టుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు స్పాట్‌కు చేరుకుని అశ్విన్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం నిర్మల్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. బాలుడు ఆడుతూ ప్రమాదవశాత్తు కందకంలో పడిపోయాడా..? లేక ఎవరైనా హతమార్చారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తును చేపడుతున్నారు.

# NH 65పై విస్తరణ పనుల దృష్ట్యా ట్రాఫిక్ ఆంక్షలు..
## ఏపీ నుంచి వచ్చే వాహనాల దారి మళ్లింపు

మొదటి పేజీ తరువాయి

ప్రత్యామ్నాయ మార్గాలు ఇలా..

గుంటూరు నుంచి హైదరాబాద్ వచ్చేవారు గుంటూరు వయా మాచర్ల - మిర్యాలగూడ - పెద్దవూర - హాలియా - చింతపల్లి - మాల్ మీదుగా హైదరాబాద్ చేరుకోవచ్చు. ఇక నల్లగొండ నుంచి వచ్చేవారు నల్లగొండ వయా మర్రిగూడ బైపాస్ - మునుగోడు - చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ వెళ్లవచ్చు. అదేవిధంగా విజయవాడ నుంచి వచ్చే లారీలు, ఇతర భారీ వాహనాలను కోదాడ వద్ద దారి మళ్లించి, మాల్ మీదుగా హైదరాబాద్‌కు అనుమతిస్తున్నారు. ఒకవేళ NH 65పై ట్రాఫిక్ జామ్ తీవ్రంగా ఉంటే, చిట్యాల నుంచి భువనగిరి మీదుగా వాహనాలను హైదరాబాద్ వైపు మళ్లించేందుకు పోలీసులు ప్లాన్ చేస్తున్నారు.

డ్రోన్లతో నిత్యం నిఘా..

ట్రాఫిక్ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనించేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలు, సీసీ టీవీలను ఉపయోగిస్తున్నారు. ప్రయాణికులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హైవేపై అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనదారులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# లిక్కర్ స్కామ్ కేసులో బిగ్ అప్‌డేట్..
## విజయసాయి రెడ్డికి ఈడీ నోటీసులు

జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్ స్కామ్ కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇదే కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇవాళ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22న ఢిల్లీ లేదా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో స్పష్టంగా పేర్కొన్నారు.

కాగా, 2019 నుంచి 2024 మధ్య ఆంధ్రప్రదేశ్ లో అమలు చేసిన మద్యం విధానంలో భారీగా అక్రమాలపై ఈడీ విస్తృతంగా విచారణ చేపడుతోంది ఈ కేసులో ఇప్పటికే పలువురు రాజకీయ నేతలు, అధికారుల పేర్లు వెలుగులోకి రాగా, విజయసాయిరెడ్డికి నోటీసులు అందడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది. మద్యం సరఫరాదారులు, డిస్టిలరీల నుంచి భారీ ఎత్తున ముడుపులు స్వీకరించి, ఆ నగదును మనీ లాండరింగ్ ద్వారా మళ్లించినట్లుగా విజయసాయిరెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. విదేశాలకు లేదా ఇతర రాష్ట్రాలకు హవాలా రూపంలో నగదు బదిలీ జరిగిందనే కోణంలో ఈడీ లోతైన దర్యాప్తు చేపడుతుండా ఆయన పేరు వెలుగులోకి వచ్చినట్లుగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ ఇప్పటికే సేకరించిన కీలక పత్రాలు, సాక్ష్యాల ఆధారంగా ఈడీ అధికారులు విచారణను మరింత వేగవంతం చేసింది. గతంలోనూ కాకినాడ పోర్ట్ వ్యవహారంలో విజయసాయిరెడ్డి ఈడీ విచారణను ఎదుర్కొనగా.. తాజాగా ఆయనకు లిక్కర్ స్కామ్ కేసులో ఉచ్చు బిగుస్తోంది.

# మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పాపారావు ఎన్ కౌంటర్!

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో పాపారావు దళం సంచరిస్తోందన్న సమాచారం మేరకు బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజ్ నేతృత్వంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, కోబ్రా దళాలు శనివారం తెల్లవారుజామున జాయింట్ కూబింగ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈ క్రమంలో జరిగిన భీకర కాల్పుల్లో పాపారావుతో పాటు మరో మావోయిస్టు మరణించారు. పాపారావుపై కోటి రూపాయల వరకు రివార్డు ఉంది. కాగా ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలతో పాటు రెండు ఏకే రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఇంకా ఎన్ కౌంటర్ కొనసాగుతోంది.

తప్పించుకున్న చోటే ఎన్‌కౌంటర్..

తనకోసం చాలా కాలంగా గాలిస్తున్న భద్రతా దళాల నుంచి పాపారావు గతేడాది నవంబర్ లో తృటిలో తప్పించుకున్నారు. బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో నవంబర్ 11న జరిగిన ఎన్‌కౌంటర్ నుంచి ఆయన తప్పించుకున్నారు. ఈ ఘటనలో మద్దేడు ఏరియా కమిటీ కార్యదర్శి బుచ్చన్నతో పాటు పాపారావు భార్య పామేడు ఏరియా కమిటీ కార్యదర్శి ఊర్మిళ మృతి చెందింది. అయితే నాడు ఇంద్రావతి నేషనల్ పార్క్ అడవుల్లో నుంచి తప్పించుకున్న పాపారావు ఇప్పుడు అదే అడవుల్లో భద్రతా దళాల చేతిలో చనిపోయారు.

# పురుషులకు సైతం ఫ్రీ బస్! ఏఐడీఎంకే సంచలన ఎన్నికల హామీలు ప్రకటన..



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరానికి ఏఐడీఎంకే ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. శనివారంపార్టీ వ్యవస్థాపకుడు ఎంజీ రామచంద్రన్ 109వ జయంతిని పురస్కరించుకుని, పార్టీ ప్రధాన కార్యాలయంలో నివాళులర్పించిన అనంతరం పళనిస్వామి ఐదు కీలక హామీలను ప్రకటించారు. మేనిఫెస్టో కమిటీ పర్యటనలు పూర్తికాకముందే ప్రజల్లోకి వెళ్లేందుకు కీలక నిర్ణయాలు వెల్లడించారు.

పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం...ప్రస్తుతం మహిళలకు అందుతున్న ఉచిత సిటీ బస్సు ప్రయాణ సౌకర్యాన్ని పురుషులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీనివల్ల సామాన్య, మధ్యతరగతి పురుషులపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే 'మగళీర్ కులవిళక్కు' పథకం కింద ప్రతి కుటుంబంలోని మహిళా యజమానికి నెలకు రూ. 2,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తామన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని వారికి ప్రభుత్వమే స్థలం ఇచ్చి కాంక్రీట్ ఇళ్లు, పట్టణాల్లో బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించి నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో కొత్తగా పెళ్లైన జంటలకు ప్రత్యేకంగా ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

అమ్మ టూ వీలర్ స్కీమ్...గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు 100 రోజుల ఉపాధి హామీ పథకాన్ని 150 రోజులకు పెంచుతామని హామీ ఇచ్చారు. అమ్మ టూ వీలర్ స్కీమ్ కింద 5 లక్షల మంది మహిళలకు ద్విచక్ర వాహనాల కొనుగోలుపై రూ. 25,000 సబ్సిడీ అందిస్తామని వెల్లడించారు.

మా పథకాన్ని డీఎంకే కాపీ కొట్టింది...రాష్ట్రం ఇప్పటికే అప్పుల్లో ఉండగా ఇన్ని ఉచిత పథకాలు ఎలా సాధ్యమని మీడియా ప్రశ్నించగా.. పళనిస్వామి అందుకు ధీటుగా స్పందించారు. ప్రస్తుత డీఎంకే ప్రభుత్వానికి పరిపాలనా దక్షత లేదని. తాము అధికారంలో ఉన్నప్పుడు కరోనా కష్టకాలంలో కూడా ఆర్థిక వ్యవస్థను సమర్థవంతంగా నడిపినట్లు తెలిపారు. సరైన ప్రణాళిక, పరిపాలనా సామర్థ్యం ఉంటే ఇవన్నీ సాధ్యమేనని అని ఆయన స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో తాము రూ. 1,500 ఇస్తామని చెబితే, డీఎంకే దాన్ని కాపీ కొట్టిందని, కానీ ఇప్పుడు తాము మరింత మెరుగైన పథకాలతో ప్రజల ముందుకు వస్తున్నామని పళనిస్వామి తెలిపారు. మేనిఫెస్టో కమిటీ నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని భారీ పథకాలను ప్రకటిస్తామని ఆయన వెల్లడించారు.

# సీఎం తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటుండు మాజీ మంత్రి కేటీఆర్ సెన్సేషనల్ కామెంట్స్

సీఎం రేవంత్ రెడ్డి అనాలోచితంగా తుగ్లక్‌లా నిర్ణయాలు తీసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన సికింద్రాబాద్ కార్పొరేషన్ సాధన కోసం చేపట్టి శాంతి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం వాహనాల నెంబర్ ప్లేట్లపై టీఎస్‌గా నామకరణం చేస్తే.. అధికారంలో వచ్చిన కాంగ్రెస్ టీజీ మార్చిందన్నారు. దాంతో ఏవరి జీవితాలు మారాయో.. ఎవరికి ఆనంద కలిగిందో తెలియదని అన్నారు. తీసుకుంటున్న నిర్ణయాలు చారిత్రక నగరం సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఆయన పాలన 'పిచ్చోడి చేతిలో రాయిలా' మారిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ ప్రజల ఆకాంక్షలకు మద్దతుగా నిర్వహించ తలపెట్టిన 'శాంతి ర్యాలీ'ని ప్రభుత్వం అప్రజాస్వామికంగా అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

సికింద్రాబాద్ అస్తిత్వంపై దాడి..చారిత్రక జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, కానీ ప్రస్తుత ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల వల్ల సికింద్రాబాద్ తన ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పుస్తకాల్లో చదువుకున్న తుగ్లక్ పాలనను ఇవాళ రేవంత్ రెడ్డి రూపంలో చూస్తున్నామని ఎద్దేవా చేశారు. అధికార చిహ్నాల మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బతుకమ్మను తొలగించడం వంటి చర్యల వల్ల ప్రజలకు వచ్చే లాభం ఏమిటో ప్రభుత్వం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అభివృద్ధి శూన్యం.. విధ్వంసం నిరంతరం...ఎన్నిలక సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా నగరంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చారని, కానీ రేవంత్ రెడ్డి వాటిని మళ్లీ మార్చాలని చూడటం ప్రజలకు ఇబ్బందికరమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వార్డులు, జోన్లను పెంచి నిధులు ఇచ్చి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతియుతంగా చేపట్టిన ర్యాలీని ప్రభుత్వం భగ్నం చేయడం అన్యాయమని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటి వరకు శాంతి ర్యాలీకి అనుమతినిచ్చి, తెల్లవారేసరికి వేలాది మంది కార్పొరేటర్లను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమా లేక నియంతృత్వమా..? రాహుల్ గాంధీ ఈ అరాచక పాలనపై స్పందించాలని కేటీఆర్ అన్నారు.

# పుర'పోరు'లో కాంగ్రెస్ హై వోల్టేజ్ ప్లాన్..! మంత్రులకే మున్సిపల్ విజయం బాధ్యతలు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు పూర్తయ్యే వరకు ఫీల్డ్‌లోనే: వచ్చేవారం ఎన్నికల షెడ్యూలును ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నది. దీంతో షెడ్యూల్ విడుదలైన వెంటనే సొంత నియోజకవర్గంలోని మున్సిపాలిటీలతో పాటు, తమకు అప్పగించిన మున్సిపాలిటీలపై మంత్రులు ఫోకస్ పెట్టేవిధంగా సీఎం రేవంత్ క్యాలెండర్ తయారు చేసినట్లు సమాచారం. ఇప్పటికే కొందరు మంత్రులతో మున్సిపల్ స్ట్రాటజీపై డిస్కషన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ నెల 18న మేడారంలో జరిగే కేబినెట్ సమావేశంలో పాలనా అంశాలపై చర్చించిన తరువాత మున్సిపల్ ఎన్నికల వ్యూహాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ నెల 19న సీఎం రేవంత్ మేడారంలో నూతనంగా నిర్మించిన సమ్మక్క-సారక్క గద్దెలను ప్రారంభించిన అనంతరం ఆయన దావోస్ వెళ్లనున్నారు. దీంతోపాటు అమెరికాలో పర్యటించి ఫిబ్రవరి 2న తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు. ఆయన వచ్చేలోపు మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకోనుంది. ఈలోపు అభ్యర్థుల ఎంపిక, ప్రచారం తీరుపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి పోలింగ్ పూర్తయ్యేవరకు మంత్రులు తమకు అప్పగించిన మున్సిపాలిటీలో నిత్యం పర్యటిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పనిచేయాల్సి ఉంటుంది.

రెబల్స్‌ను బుజ్జగించాల్సింది వారే..: షెడ్యూల్ నుంచి పోలింగ్ వరకు ఏ రోజు ఏం చేయాలి? అభ్యర్థుల ఎంపిక ఏ విధంగా ఉండాలి? రెబల్స్ లేకుండా ఏ ప్లాన్ అమలు చేయాలి? అనే అంశాలపై వివరించనున్నారు. ఈ మధ్య జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కొంతమంది ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోకపోవడంతో రెబల్స్ పోటీ చేశారు. దీనితో కొన్ని చోట్ల బీఆర్ఎస్ మద్దతుదారులు గెలిచారు. మున్సిపల్ ఎన్నికల్లో అలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం భావిస్తున్నారు. కార్పొరేటర్, కౌన్సిలర్‌గా టికెట్లు దక్కని లీడర్లు రెబల్స్‌గా దిగడం సహజం. ఆలాంటి వారిని పోటీ నుంచి తప్పించేందుకు ప్రత్యేకంగా మంత్రులు చొరవ తీసుకుని, రెబల్స్ బెడద లేకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని సంకేతాలను సీఎం ఇవ్వనున్నట్లు తెలిసింది.

బీఆర్ఎస్, బీజేపీ పట్టున్న చోట స్పెషల్ ఫోకస్: ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీకి పట్టుంది. అక్కడ తమ ఉనికిని కాపాడుకునేందుకు కమలం నేతలు మున్సిపల్ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకునేందుకు ప్లాన్ చేస్తున్నారు. అందుకని ఆ మూడు ఉమ్మడి జిల్లాల్లోని మున్సిపోల్స్ బాధ్యతలను ఆ మూడు జిల్లాలకు చెందిన మంత్రులతో పాటు సీనియర్ లీడర్లకు అప్పగించాలని భావిస్తున్నారు. అలాగే బీఆర్ఎస్ బలంగా ఉన్న మున్సిపాలిటీల బాధ్యతలను ప్రస్తుతం సీనియర్ మంత్రులకు అప్పగించే చాన్స్ ఉంది.

# మా దృష్టికి వచ్చింది.. సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లకు సీపీ సజ్జనార్ మరో హెచ్చరిక

సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. రీల్స్‌లో ఆడంబరమైన బిల్డప్ ఇచ్చి, రియాలిటీలో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు వంటి విలువైన బహుమతులు ఇస్తామంటూ కొంతమంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు లక్కీ డ్రాల పేరిట మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని సీపీ తెలిపారు. బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో వీళ్ళు దర్శనమిస్తున్నారని పేర్కొన్నారు.

చట్టప్రకారం చర్యలు తప్పవు..: అమాయకుల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తూ నిండా ముంచుతున్న ఇన్‌ఫ్లుయెన్సర్లపై చట్టప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ తరహా మోసాలపై ది ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్ (బ్యానింగ్) యాక్ట్1978 ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మోసాలకు పాల్పడే వారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్‌లైన సరే ఎవరికీ మినహాయింపు ఉండదని సీపీ తేల్చిచెప్పారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకునే ప్రయత్నం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్) వేదికగా హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఇన్‌స్టాగ్రామ్‌లో ట్రెండ్ అవుతున్న లక్కీ డ్రా రీల్స్ పోస్ట్ చేశారు.

# 'మోడల్ స్కూల్' నోటిఫికేషన్

ఇంగ్లిష్ మీడియం చదువులు.. నాణ్యమైన విద్యకు కేరాఫ్ అడ్రస్ అయిన తెలంగాణ మాడల్ స్కూల్స్‌లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. 2026-27 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్‌నికోలస్ శుక్రవారం షెడ్యూల్ విడుదల చేశారు. 6వ తరగతితోపాటు, 7-10తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకి షెడ్యూల్ విడుదల చేశారు. విద్యార్థులు http://telanganams. cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చు. జనరల్ విద్యార్థులు రూ. 200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 పరీక్ష ఫీజుగా చెల్లించాలి. ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ శనివారం విడుదల కానున్నది. ఈనెల 28 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అవుతుంది. విద్యార్థులు ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 9 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 19న నిర్వహిస్తారు. రాష్ట్రంలో 194 మాడల్ స్కూళ్లు ఉండగా, 6వ తరగతిలో 19,400సీట్లతోపాటు, ఇతర తరగతుల్లో49వేలకు పైగా సీట్లు ఉన్నాయి.

# రాష్ట్రంలో తీవ్ర విషాదం.. తల్లితో పాటు ఇద్దరు పిల్లల అనుమానాస్పద మృతి

రాష్ట్రంలో మరో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తల్లితో పాటు ఇద్దరు పిల్లలు అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన నంద్యాల పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఎన్జీవో కాలనీ లోని ఓ ఇంట్లో నివాసం ఉండే మల్లిక (26), ఇషాన్ సాయి (2), ఏడు నెలల పసికందు విగత జీవులుగా పడి ఉండటాన్ని కాలనీవాసులు గుర్తించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందజేయగా వారు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే, వారి మరణానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా చంపేశారా..? అన్న కోణంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నారు. క్లూస్ టీమ్ ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

# ప్రాణం మీదకు తెచ్చిన ఫొటోలు.. గడ్డకట్టిన
## చెరువులో దిగి ఇద్దరు స్పాట్ డెడ్

అరుణాచల్ ప్రదేశ్ లోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన సెలా సరస్సు వద్ద ఘోర ప్రమాదం జరిగింది. ప్రకృతి అందాలను కెమెరాలో బంధించాలనే ఉత్సాహం ఇద్దరు పర్యాటకుల ప్రాణాలను బలితీసుకుంది. వివరాల్లోకి వెళితే.. చలికాలం కావడంతో సెలా సరస్సు పూర్తిగా గడ్డకట్టి మంచు పలకలా కనిపిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడికి వెళ్లిన కొందరు పర్యాటకులు ఆ మంచుపై నిలబడి ఫోటోలు దిగాలని సరస్సు మధ్యలోకి వెళ్లారు. అయితే, వారు నిలబడిన చోట మంచు పొర ఒక్కసారిగా విరిగిపోవడంతో, ఇద్దరు పర్యాటకులు నీటిలో పూర్తిగా మునిగిపోయారు. దీంతో సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. తీవ్రంగా శ్రమించిన అధికారులు అప్పటికే నీటిలో పడి మరణించిన ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. సరస్సులో మంచు గడ్డలు పేరుకుపోయి ఉండటం, ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీల్లో ఉండటంతో రెండో మృతదేహం కోసం గాలింపు చర్యలు సవాలుగా మారాయి.

# సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదం ఇద్దరు టీచర్లు దుర్మరణం, మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లకు తీవ్రగాయాలు



సూర్యాపేట జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరవపల్లి వద్ద వేగంగా వేగంగా వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు టీచర్లు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు హెడ్‌మాస్టర్లు తీవ్రంగా గాయపడ్డారు.

వివరాల్లోకి వెళ్తే.. సంక్రాంతి సెలవుల అనంతరం శనివారం పాఠశాలలు పున:ప్రారంభం కావడంతో నల్గొండ నుంచి ఐదుగురు ఉపాధ్యాయులు కారులో తుంగతుర్తిలోని స్కూల్‌కు బయల్దేరారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉండగా, ఇద్దరు పురుషులు ఉన్నారు. వీరు వెళ్తున్న కారు అరవపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కస్తూర్బా పాఠశాలలు ఎస్‌వోగా పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కల్పన అక్కడికక్కడే దుర్మరణం చెందింది. రావులపల్లి హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న పోరెడ్డి గీతారెడ్డి, తుంగతుర్తి హెడ్‌మాస్టర్ అల్వాల ప్రవీణ్, అన్నారం హెడ్‌మాస్టర్ అల్వాల సునీత తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.

ప్రమాదం గురించి సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గీతారెడ్డి కూడా మరణించారు.

# కుటుంబ తగాదాలతో యువకుడి ఆత్మహత్య

కుటుంబ తగాదాలతో మనస్థాపం చెందిన ఓ యువకుడు చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కామారెడ్డి మండలం శాబ్దిపూర్ తండాలో చోటు చేసుకుంది. దేవునిపల్లి ఎస్సై రంజిత్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి మండలం శాబ్దిపూర్ తండాకు చెందిన మాలావత్ సాయికుమార్(20) ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఉదయం కుటుంబంలో చిన్నపాటి గొడవ జరగడంతో మనస్థాపం చెంది శాబ్దిపూర్ తండా శివారులో గల పుల్చేరుకుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే తండా వాసులు అతన్ని నీటిలో నుంచి బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతుడు తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు. కాగా మృతునికి ఇంకా వివాహం కాలేదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి

- బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు
- గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య తగ్గింది
- జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ఇది కద నిజం: శనివారం రోజు కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లాలో రోడ్డు భద్రతా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గిందని, గత సంవత్సరం లో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య 204, ఉండగా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన 174 మంది మాత్రమే చనిపోవడం జరిగిందన్నారు. యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా రక్షణ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న



స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నేషనల్ హైవే అథారిటీ, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్ సేఫ్టీ సమావేశాల్లో చర్చించిన అంశాలకు సంబంధించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత, ఆర్ టి ఏ నర్సింహా,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు పిలుపు

ఇది కద నిజం: శనివారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో మాదకద్రవ్యాల నిరోధక కార్యక్రమంలో భాగంగా ఏ.ఎస్పీ రాహుల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యువత డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను గురించి ప్రజలకు తెలియపరచాలన్నారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అధికారులకు తెలియజేయాలని డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. యువత మాదక ద్రవ్యాల వాడకుండా గ్రామాలలో,



పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి నర్సింహా రావు, వైద్య శాఖ అధికారి డా.మనోహర్, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో ప్రజల ఆకాంక్షలను అడ్డుకోలేరు

- ప్రభుత్వానికి పద్మారావు గౌడ్ హెచ్చరిక
- సికింద్రాబాద్ బచావో ఉద్యమం ఉధృతం చేశామని వెల్లడి

ఇది కద నిజం,సికింద్రాబాద్, జనవరి 17 : సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడేందుకు ప్రత్యేక మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శనివారం నిర్వహించదాలపెట్టిన ర్యాలీ కి పోలీసులు అనుమతి నిరాకరించడం పట్ల సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మోండా మార్కెట్ లోని పద్మారావు గౌడ్ నివాసం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ముందు జాగ్రత్తగా పోలీసులు ఆయనను ఇంటి నుంచి వెళ్ళకుండా అడ్డుకోవడంతో పెద్ద సంఖ్యలో నేతలు,

కార్యకర్తలు పద్మారావు గౌడ్ నివాసానికి చేరుకొని సంఘీభావంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ జంటనగరాల్లో ఒకటైన సికింద్రాబాద్ కు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. సికింద్రాబాద్ ప్రాముఖ్యతను కనుమరుగు చేసేలా ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడం విడ్డూరమని విమర్శించారు. సికింద్రాబాద్ ఉనికిని చాటుకొనేందుకు ఉద్యమిస్తామని తెలిపారు. ర్యాలీకి అనుమతించకుండా తమ పార్టీ నేతలు, కార్పొరేటర్లు, కార్యకర్తలను పోలీసుల ద్వారా అడ్డుకోవడం , అరెస్టులు చేయడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించి ప్రజల ఆకాంక్షలను నిర్వీర్యం చేస్తే తీవ్రంగా స్పందిస్తామని తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి అందిన సమాచారం మేరకు ర్యాలీని రద్దు చేసుకున్నామని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసి గాంధీ నగర్, చిలకలగూడ, గోషామహల్, మోండా మార్కెట్,



ఉస్మానియా యూనివర్సిటీ వంటి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించిన తమ పార్టీ నేతలు, కార్యకర్తలను వెంటనే విడుదల చేసియాలని పద్మారావు గౌడ్ డిమాండు చేశారు. కాగా పెద్ద సంఖ్యలో సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలమండీ, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్ల బీ.ఆర్.ఎస్. నాయకులు, పద్మరావు గౌడ్ నివాసానికి చేరుకొని నినాదాలు చేశారు.

# అరెస్టులకు భయపడేది లేదు

## హామీల అమలు వరకు పోరాటం ఆపం: బిఆర్ఎస్ నేత బాలు నాయక్

ఇది కద నిజం,బాలానగర్, మహబూబ్ నగర్: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడంపై బిఆర్ఎస్ బాలానగర్ వర్కింగ్ ప్రెసిడెంట్ యం. బాలునాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులతో తమ గొంతు నొక్కలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాలు నాయక్ విమర్శించారు. నేటికీ రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ కాలేదని, యూరియా కొరతతో రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపోను ఎరువులు అందించకపోగా, కొత్తగా 'యాప్' విధానాన్ని తీసుకొచ్చి రైతులను ప్రభుత్వం నరకయాతన పెడుతోందని మండిపడ్డారు.




ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క మాటను ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. "నిరుద్యోగ భృతి ఊసే లేదు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ జాడ లేదు. పెన్షన్ల పెంపు, తులం బంగారం హామీలు కాగితాలకే పరిమితమయ్యాయి. కళ్యాణలక్ష్మి చెక్కులు సకాలంలో రాక పేదలు ఇబ్బందులు పడుతున్నారు" అని విమర్శించారు. కేసీఆర్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేకపోతోందని ఎద్దేవా చేశారు. అభివృద్ధి శూన్యమని, చెప్పుకోవడానికి ఏమీ లేకే అక్రమ అరెస్టులు, కేసులతో ప్రతిపక్షాన్ని భయపెట్టాలని చూస్తున్నారని బాలు నాయక్ పేర్కొన్నారు. ఇలాంటి ప్రజాస్వామ్య విరుద్ధ చర్యలు మానుకొని, తక్షణమే హామీల అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

ఇనుగుర్తి, 17 జనవరి, ఇది కద నిజం: మండల కేంద్రంలో శు క్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగెం శివ మృతదేహానికి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రిలో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు సంగెం మహేందర్,నాంపల్లి అజయ్ లను పరామర్శించిన ఇనుగుర్తి గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లి సతీష్, గంజీ రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య తదితరులు.



# రీల్స్‌లో బిల్డప్.. రియాలిటీలో ఫ్రాడ్!

## లక్కీడ్రా ఇన్‌ఫ్లుయెన్సర్ల పట్ల జాగ్రత్త!

ఇది కద నిజం: సోషల్ మీడియాలో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కార్లు, బైకులు, ప్లాట్లు, ఇస్తామంటూ లక్కీ డ్రాల పేరుతో మోసాలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. బెట్టింగ్ యాప్ ల



ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రాలు అంటూ కొత్త వేషాలతో వీళ్ళు దర్శనమిస్తున్నారు. అమాయకపు ప్రజల ఆశను ఆసరాగా చేసుకుని నిండా ముంచుతున్న ఇన్‌ఫ్లూయెన్సర్లపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. The Prize Chits and Money Circulation Schemes (Banning) Act-1978 ప్రకారం కేసులు నమోదు చేస్తాం. మోసాలకు పాల్పడే వారు సెలబ్రిటీలైనా, సోషల్ మీడియా స్టార్లైనా సరే.. ఎవరినీ ఉపేక్షించేది లేదు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవు.

# పరిగినస్కల్ బ్రిడ్జ్ పనుల్లో వేగం

## నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే TRR ఆదేశం

ఇది కద నిజం, పరిగి, జనవరి 17: పరిగినస్కల్ మార్గంలో ప్రజల చిరకాల వాంఛ అయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శనివారం నాడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అధికారులతో కలిసి నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, గడువులోగా బ్రిడ్జ్ అందుబాటులోకి రావాలని అధికారులను ఆదేశించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే TRR మాట్లాడుతూ.. గత కొంతకాలంగా ఈ మార్గంలో రాకపోకలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రిడ్జ్ పనులకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తయితే పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు శాశ్వతంగా తొలగిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పనులు త్వరగా పూర్తి చేయడమే కాకుండా, నాణ్యత ప్రమాణాలను పాటించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని కాంట్రాక్టర్లను, సంబంధిత శాఖ అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు ప్రముఖ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి జిల్లా: ఆలేరు నియోజకవర్గ బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత జనగామ జిల్లాలోని సిద్ధుల గుట్ట శివాలయంలో, సిద్దిపేట జిల్లా కొమురవేల్లి మల్లన్న ఆలయంలో, కొండపోచమ్మ ఆలయంలో, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయంలో ,కొండ గట్టు అంజన్న ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అనిత మాట్లాడుతూ, ఆలేరు ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం దైవ ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. ఆలయ సంప్రదాయాలను గౌరవిస్తూ పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు.



# బేగంపేటలో కలకలం రేపుతున్న పులి అడుగులు

ఇది కద నిజం: యాదాద్రి జిల్లా రాజపేట మండలం బేగంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇటీవల కనిపించిన పులి అడుగులు గ్రామస్తుల్లో తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నాయి. నీల బాలకృష్ణ పొలాల వద్ద పులి అడుగుల ముద్రలు స్పష్టంగా కనిపించడంతో విషయం ఒక్కసారిగా గ్రామమంతా వ్యాపించింది.



గ్రామస్తులు అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రాంతాన్ని పరిశీలించి, పులి నిజంగా ఉన్నదా లేదా అనే విషయాన్ని నిర్ధారించాలని కోరుతున్నారు. అలాగే గ్రామంలో గస్తీ పెంచి, ప్రజలకు తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకొని బేగంపేట ప్రజలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మినేపల్లిలో 'మద్యపాన నిషేధం'

## • బెల్ట్ షాపులు నడిపితే లక్ష రూపాయల జరిమానా



ఇది కద నిజం,నవాబుపేట, జనవరి 17: మండల పరిధిలోని మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధం విధిస్తూ గ్రామ సభ సంచలన నిర్ణయం తీసుకుంది. శనివారం నాడు గ్రామ సర్పంచ్ తలారి వెంకటమ్మ, ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామంలో బెల్ట్ దుకాణాల వల్ల జరుగుతున్న అనర్థాలను అరికట్టేందుకు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో పొద్దున్నే లేచినప్పటి నుండి అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా మద్యం అమ్మడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. విచ్చలవిడిగా మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరగడం, కిందపడి గాయపడడం వంటి ఘటనలు నిత్యకృత్యమయ్యాయని గ్రామస్తులు వాపోయారు. దీనివల్ల ఆర్థికంగా చితికిపోయి అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

నేటి (17-01-2026) నుండి గ్రామంలో మద్యం అమ్మకాలు పూర్తిగా నిలిపివేయాలని పంచాయతీ స్పష్టం చేసింది. ఎవరైనా ఈ తీర్మానాన్ని ధిక్కరించి మద్యం లేదా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారికి రూ. 1,00,000 (అక్షరాలా లక్ష రూపాయలు) జరిమానా విధిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా, రహస్యంగా మద్యం అమ్మే వారిని సాక్ష్యాలతో సహా పట్టిచ్చిన వారికి గ్రామ పంచాయతీ తరపున రూ. 10,000 నగదు బహుమతి అందజేస్తామని సర్పంచ్ ప్రకటించారు. గ్రామ అభివృద్ధి, శాంతిభద్రతలు మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి గ్రామస్తులందరూ కట్టుబడి ఉండాలని సర్పంచ్ వెంకటమ్మ, ఉప సర్పంచ్ అంజయ్య విజ్ఞప్తి చేశారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో ఉత్సాహంగా 'సీఎం కప్' క్రీడా జ్యోతి ర్యాలీ

## క్రీడా జ్యోతి ర్యాలీని ప్రారంభించిన రాజేంద్రనగర్ తహశీల్దార్ బొమ్మ రాములు




ఇది కద నిజం, రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ మండలంలోని శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ZPHS) నుండి విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శనివారం 'సీఎం కప్' క్రీడా జ్యోతి ర్యాలీని ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుండి 294 పిల్లర్ వరకు కొనసాగిన ఈ ర్యాలీని రాజేంద్రనగర్ తహశీల్దార్ బొమ్మ రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని తెలిపారు. మండల స్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 5 వరకు మరియు జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుండి 12 వరకు జరుగుతాయని ఆయన వెల్లడించారు. క్రీడల్లో పాల్గొనాలనుకునే అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లేని వారు జోనల్ మరియు జిల్లా స్థాయి పోటీలకు అర్హులు కారని, కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని తక్షణమే సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్లు, ఎంఈఓ శంకర్ రాథోడ్, జోనల్ ఇన్‌చార్జ్ గాంగ్యా నాయక్ ప్రసంగిస్తూ.. క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. జాతీయ స్థాయి సర్టిఫికెట్లు పొందిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 2 శాతం రిజర్వేషన్ ఉంటుందని, దీనికోసం విద్యార్థులు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పాఠశాలల్లో కఠిన సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం భూక్యా శ్రీను నాయక్, ప్రముఖ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జోనల్ సెక్రటరీ గాంగ్యా నాయక్ మరియు ఉపాధ్యాయ సంఘం నాయకులు సుదర్శన్, వెంకటయ్య, యాదగిరి, జనార్ధన్ చారి పాల్గొన్నారు. అలాగే పీడీ జ్యోతి, ఉపాధ్యాయులు సరళమ్మ, నర్సింహా చారి, సుధాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జయభేరి

## అత్తాపూర్ పిల్లర్ నెం. 143 వద్ద బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుతూ బిజెపి శ్రేణుల సందడి



ఇది కద నిజం,అత్తాపూర్, జనవరి 17: మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. శనివారం ఉదయం హైదర్‌గూడ చౌరస్తాలోని పిల్లర్ నంబర్ 143 వద్ద డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుతూ విజయానందాన్ని వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా సుల్గే వెంకటేష్ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా శివసేన గుప్పిట్లో ఉన్న ముంబై కార్పొరేషన్‌ను ఈరోజు బిజెపి కైవసం చేసుకోవడం చారిత్రాత్మకమని కొనియాడారు. బిజెపి పట్ల ప్రజలకున్న నమ్మకానికి ఈ విజయం నిదర్శనమని అన్నారు. మహారాష్ట్ర ఫలితాల ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందని, రాబోయే రోజుల్లో హైదరాబాద్ కార్పొరేషన్‌పై కూడా బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు. ఈ విజయకోత్సవ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయ్ కుమార్, కిరణ్, కే కృష్ణ, డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్, పెంజర్ల వెంకట్రెడ్డి, ఎస్.బి. హరినాథ్, హరి, జయనంద్ రెడ్డి, శశికాంత్ శర్మ, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, విజయ స్వామి, మల్లేష్ చారి, ఎల్. వెంకటేష్, రాము, శివ, భరత్, బాలకృష్ణ, అనురాధ, ప్రవీణ్, అమర్, శ్రీనివాస్, సతీష్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొని పార్టీ నినాదాలతో పరిసరాలను హోరెత్తించారు.

# సీఎం కప్ - 2025-26 వాల్ పోస్టర్ మరియు ట్రోఫీ ఆవిష్కరణ




ఇది కద నిజం: తెలంగాణ రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించే లక్ష్యంతో చేపట్టిన సీఎం కప్ రెండో ఎడిషన్ సన్నాహక కార్యక్రమాలు మహబూబ్ నగర్ వేదికగా ప్రారంభమయ్యాయి. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారితో కలిసి ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన ట్రోఫీ, జెర్సీ మరియు బ్రోచర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి, గ్రామీణ స్థాయిలోని ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు ఒక గొప్ప వేదికగా నిలుస్తాయని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల కల్పనకు మరియు క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహకాలను అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంచేలా ఈ ఏడాది సీఎం కప్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా శాఖ సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మరియు స్ఏపి (శాట్స్) ఎండి డాక్టర్ సోనీ బాలాదేవి ఈ కార్యక్రమంలో పాల్గొని పోటీల నిర్వహణపై కీలక సూచనలు చేశారు. రెండో ఎడిషన్‌లో భాగంగా వివిధ క్రీడాంశాల్లో మండలం నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించనున్నారు. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ మరియు వసతులు కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు వెల్లడించారు.

# రిలేషన్‌షిప్‌లో రుక్మిణి వసంత్



కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన రుక్మిణి వసంత్ అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్‌ను సంపాదించుకుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టి తొలి ప్రయత్నంలోనే బ్లాక్‌బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఈ ఒక్క సినిమాతోనే ఆమెకు ఊహించని స్థాయిలో గుర్తింపు లభించింది. ఆ తర్వాత వచ్చిన కొన్ని సినిమాలు ఆశించిన ఫలితం ఇవ్వకపోయినా, రిషబ్ శెట్టితో కలిసి నటించిన 'కాంతార: చాప్టర్ 1' ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. ఈ సినిమా సెన్సేషన్‌గా మారడంతో రుక్మిణి క్రేజ్ పెరిగింది.

నటన, అందంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న రుక్మిణి ప్రస్తుతం తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస అవకాశాలు దక్కించుకుంటోంది. ప్రస్తుతం ఆమె యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' చిత్రంలో కీలక పాత్రలో కనిపించనుంది. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా మూవీలో కియారా అద్వానీ, నయనతార, తారా సుతారియా వంటి స్టార్ హీరోయిన్లు కూడా భాగమయ్యారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ మిశ్రమ స్పందన తెచ్చుకున్నప్పటికీ సినిమాపై అంచనాలు మాత్రం తగ్గలేదు.ఇలాంటి సమయంలో రుక్మిణి వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.

తాజాగా బయటకు వచ్చిన ఓ ఫోటోలో ఆమె సిద్ధాంత్ నాగ్ అనే వ్యక్తిని హగ్ చేసుకున్నట్లు కనిపించడంతో రిలేషన్‌షిప్ రూమర్స్ ఊపందుకున్నాయి. ఈ ఒక్క ఫోటోతోనే నెటిజన్లు రకరకాలుగా చర్చించుకోవడం మొదలుపెట్టారు. కొంతమంది ఇది సన్నిహిత స్నేహానికి సంబంధించిన క్షణం మాత్రమేనని అభిప్రాయపడుతుండగా, మరికొందరు మాత్రం వీరిద్దరి మధ్య ప్రేమ బంధం ఉందని అంటున్నారు. రుక్మిణి కమిటెడ్ అని తెలుగుసుకున్న కుర్రాళ్లు ఈ వార్తతో షాక్‌కు గురై సోషల్ మీడియాలో హార్ట్ బ్రేక్ ఎమోజీలతో స్పందిస్తున్నారు. సిద్ధాంత్ నాగ్ ఎవరు? రుక్మిణి జీవితంలో ఆయన పాత్ర ఏంటి? అనే ప్రశ్నలు ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

# మెగా అభిమానులకు గుడ్ న్యూస్

## VT-15నుంచి బిగ్ అప్డేట్ ఇచ్చిన వరుణ్




మెగా హీరో వరుణ్ తేజ్ కు గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు అందడం లేదు. వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ, బాక్సాఫీస్ వద్ద సరైన హిట్ మాత్రం ఆయన ఖాతాలో పడలేదు. దీంతో అభిమానులు కొద్దిగా నిరాశలో ఉన్నా, వరుణ్ మాత్రం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా కొత్త ప్రాజెక్టులతో బిజీగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'VT-15' సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నాడు. షూటింగ్ పనుల్లో పాల్గొంటూనే, మరోవైపు తన కొడుకు వాయు, భార్య లావణ్యతో కలిసి కుటుంబ సమయాన్ని కూడా ఎంజాయ్ చేస్తున్నాడు.

మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతుండటంతో పాటు, అధికారిక ప్రకటన వెలువడిన నాటి నుంచే ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ అయింది. ముఖ్యంగా ఆసక్తికరమైన పోస్టర్ విడుదల కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఎప్పుడెప్పుడు కొత్త అప్డేట్స్ వస్తాయా అని మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదే సమయంలో వరుణ్ తేజ్ స్వయంగా ఓ బిగ్ అప్డేట్‌ను వెల్లడించాడు.

'VT-15' టైటిల్ గ్లింప్స్ జనవరి 19న రిలీజ్ కానున్నట్లు తెలియజేస్తూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేశాడు. ఆ పోస్టర్‌లో వరుణ్ తేజ్ లుక్ పూర్తిగా గుర్తుపట్టలేనంతగా ఉండటం ప్రత్యేక ఆకర్షణగా మారింది. చేతిలో ఓ సీసా పట్టుకుని కనిపిస్తున్న ఆయనకు గుబురుగా ఉన్న జుట్టు, భిన్నమైన గెటప్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచింది. ఆ సీసాపై 'S' అనే అక్షరం, దానిపై ఉన్న భయంకరమైన బొమ్మ, అలాగే 'కోకా' అనే పదం సినిమాపై మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మొత్తానికి 'VT-15'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతూనే ఉన్నాయి.